# ఆకాశం అంచుల్లో...

## -పెరుమాండ్ల శ్రీదేవి

''మిత్రమా!

దశాబ్దాల నిశ్శబ్ద నిదురలో వున్న నన్ను మీ గాన ప్రకంపనాల శబ్దం మేలుకొలిపిందంటే నమ్ముతారా? నా హృదయంలో సుషుప్తంగా అలుముకున్న శూన్యంలో భాషకందని భావ విస్ఫోటనం మీ గళం ద్వారా కలిగిందంటే నిజం కాదంటారా? అమావాస్య నిశీధిలాంటి నా జీవితంలో వెన్నెల ఉదయించింది.

నిజం నేస్తం.

మీ గానం మధురమనుకుంటే ఓ మంచు అల ఎగిసినట్టు, మీ గానం ఏ జ్ఞాపకమనుకుంటే ఓ వెన్నెల స్వప్నం మొలకెత్తినట్టు, ఆ జ్ఞాపకమే జీవితమనుకుంటే తొలి సూర్య కిరణంను ముద్దాడినట్టు... ఇంతకంటే అర్థం అయ్యేలా ఎలా చెప్పాలి? ఇంతకీ ఎవరీ అమ్మాయి అని ఆశ్చర్యపోతున్నారా? ఇన్నాళ్లు మిమ్మల్ని నా గుండె లోతుల్లో నిక్షిప్తంగా దాచుకున్న దాన్ని. ఎన్నో ఆనందాల్ని, ఎన్నో విషాదాల్ని మీతో పంచుకోవాలని కలలు కంటున్నదాన్ని. ఈ వివరాలు చాలనుకుంటాను.

మళ్లీ ఉత్తరం వ్రాస్తాను. ఎదురుచూస్తారని ఆశిస్తూ...

మన్విత''

ఆ లెటర్ చదివి ఆశ్చర్యపోయాను నేను. నాకు అభిమానుల దగ్గర నుండి ఎన్నో ఉత్తరాలు వస్తాయి. కానీ వాటికి భిన్నంగా వుంది ఈ ఉత్తరం. మళ్లీ చదివాను.

అమావాస్య నిశీధిలాంటి నా జీవితంలో వెన్నెల ఉదయించింది. తెల్లటి పేపర్ మీద ముత్యాల్లా పేర్చినట్టున్న గులాబీరంగు అక్షరాలు నన్ను ప్రశ్నిసున్నట్టు అనిపిస్తుంది. పదేపదే ఆ వాక్యాన్ని చదివి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను.

ఆ ఉత్తరమంటే నాలో నాకు తెలీకుండానే ఓ ప్రత్యేకత ఏర్పడింది.

లెటర్‌ను మడిచి జేబులో పెట్టుకున్నాను. ఆ క్షణాన నాకు తెలీదు అది నా జేబులో కాకుండా నా హృదయంలో పెట్టుకున్నానని.

★★★

నా ఆలోచనలన్నీ ఆ ఉత్తరం చుట్టే తిరుగుతున్నాయి. అది ఉత్తరంలా కాక పరిచిన ఆ అమ్మాయి హృదయంలా వుంది. ఫ్రమ్ అడ్రస్ మాత్రం లేదు.

వద్దనుకుంటూనే ఆమె ఉత్తరం కోసం ఎదురుచూడ్డం మొదలుపెట్టాను. తిరిగి వారం రోజులకు వచ్చింది లెటర్. నాలో చెప్పలేనంత ఉత్సుకత. విప్పి చదివాను.

''ప్రియ మిత్రమా!

కుశలమా! లోకమంతా చీకటి దుప్పటి కప్పుకుని నిదురిస్తుంది. నేను మాత్రం ఈ కార్తీక మాసపు చిరుచలిలో అర్ధరాత్రి ఆకాశం నుండి కురిసే వెన్నెల వెలుగులో మీకు ఉత్తరం వ్రాస్తూ ఒంటరిగా మేలుకుని వున్నాను.

నా రెప్పల సవ్వడి నాకే వినిపించేంత నిశ్శబ్దత. నా గుప్పెడంత గుండెలో మాత్రం నాకే అర్థం కాని అలజడి. నిజంగా ఎంత అద్భుతంగా పాడతారు. మీరు పాడే ప్రతి ప్రోగ్రామ్‌కి అటెండ్ అయి మీరు పాడే ప్రతి పాటనీ టేప్ చేసుకుని భద్రపరచుకుంటాను తెలుసా? అది మీ మీద ఇష్టంవల్లో, మీ గానమంటే ఇష్టంవల్లో ఇంతవరకూ అర్థం కాలేదు.

మిమ్మల్ని చూడగానే మనసులో చిన్న ప్రకంపన. హృదయంలో తీయని స్పందన. గుండె లోతుల్లో ఏదో కదలిక. ఇదే ఇదేనా ప్రేమంటే! ఏమోమరి. ఏదో తెలియని భావం హృదయాంతరాలలో ఘోషిస్తుందే తప్ప ఎంతకీ బయటకిరాదు.

> **రైలు పెట్టెలు ముక్కలు ముక్కలుగా గాల్లోకి ఎగిరాయి. ఎర్రటి మంటలు గాల్లోకి ఎగిసాయి. రైలులో ప్రయాణిస్తున్న వారి అవయవాలు తునాతునకలై చెల్లాచెదురుగా పడ్డాయి. కొందరు మంటలలో మాడి మసయి పోయారు. ఇదంతా నా కళ్లముందే జరిగింది.**

ఎంత విచిత్రం. నిన్నటివరకూ మీరెవరో నాకు తెలీదు. నేడు నాకు తెలిసిందల్లా మీరొక్కరే. ఈ అనుభూతి ఇలాగే శాశ్వతమయితే ఎంత బావుంటుంది కదూ.

మీ మన్విత''

ఉత్తరం చదవగానే స్తబ్దుగా అయిపోయాను.

ఎవరీ అజ్ఞాత ప్రేమికురాలు. ఎందుకిలా అడ్రస్ ఇవ్వకుండా దాగుడుమూతలు ఆడుతోంది. ఏమిటీ అమ్మాయి ఉద్దేశ్యం. ఒక కొలిక్కిరాని ఆలోచనలతో తల వేడెక్కిపోతోంది నాకు.

నాకు అడపాదడపా ప్రేమలేఖలు రావడం మామూలే. కానీ వాటికీ ఈమె వ్రాసిన లేఖలకీ మధ్య ఏదో తేడా. ఏదో ప్రత్యేకత.

ఒక మనిషిపై ఇష్టం ఏర్పడాలీ అంటే మాటలు అక్కర్లేదట. స్పందించే మనసు చాలుట.

నాకు తెలీకుండానే ఆమె ఉత్తరాల కోసం నిరీక్షించసాగాను. మనసులోని అనురాగాన్ని భావుకతతో వ్యక్తపరిచే ఆమె లేఖలే నా జీవితానికి వెలుగు రేఖలయ్యాయి. ఆమెనుండి లెటర్ రావడం ఆలస్యమయితే నా గొంతు మూగబోయేది. నా గానం గుండె గొంతుకలో కొట్టుకులాడేది గానీ బయటకి రాకపోయేది.

అంతటి అనుబంధం ఏర్పడింది నాకు ఆమె వ్రాసే ఉత్తరాలతో.

★★★

నవంబర్ రెండవ తేదీ రవీంద్రభారతిలో నా ప్రోగ్రాం ఫిక్స్ అయింది. నా ప్రోగ్రాం ఏర్పాటుచేసిన సంస్థ పబ్లిసిటీ చేయడం కూడా ప్రారంభించింది. ఇంకా ప్రోగ్రాం అయిదురోజులు వుందనగా వచ్చింది లేత గులాబీరంగులో వున్న కవర్. దానిపై మన్విత దస్తూరి. విప్పి చదివాను.

''డియర్ వసంత్

ఈ అర్ధరాత్రి... అందరూ నిద్రపోతున్నారు. నేను మాత్రం కనులు తెరిచి మనసు తెరిచి ఆకాశం అంచుల్లోకి, అనురాగపు అంబరంలోకి పయనిస్తాను. అప్పుడే ఆకాశంలో నక్షత్రాలని ఏరుకుంటూ నువ్వు వస్తావు. అవ్యక్తమైన ఆరాధనని మీకు చెప్పుకోవాలని ఎంతగా వెంపర్లాడుతుందని ఈ వెర్రి మనసు. అయినా తడబాటు తెరల మాటున తచ్చాడుతూనే వుంది.

ఈ హిపోక్రసీ మనుషులకి దూరంగా పండు వెన్నెలనీ, వెన్నెల జలపాతాన్ని, మంచు మైదానాన్ని సృష్టించుకున్న నా మనో ప్రపంచంలోకి అలవోకగా తేలివచ్చి నన్ను చుట్టి ముట్టింది మీ గానం. నా నిశ్శబ్ద హృదయ ప్రపంచాన్ని శృతిచేసి పలకరించింది మీ రూపం. మీ గానం వింటూ కళ్లనిండా మీ రూపాన్ని నింపుకోవడానికి వస్తున్నాను.

మన్విత''

లెటర్ చదవగానే మనసు దూది పింజలా గాలిలో తేలుతోంది. 'ఆమె వస్తుంది' అన్న ఊహే నన్ను నిలువెల్లా పులకింప చేస్తుంది. అయిదు రోజులు అయిదు యుగాలుగా గడిచిపోయాయి.

నవంబర్ రెండవ తేదీ వచ్చింది.

అనుకున్న విధంగానే ప్రోగ్రాం ప్రారంభమయింది. మైక్ ముందు నిలబడి అంతటా పరికించి చూసాను. క్రిక్కిరిసిన ప్రేక్షకుల దృష్టి నా మీదే వుంది. వీరిలో ఎక్కడో మన్విత వుంది. నన్ను చూస్తూనే వుండి వుంటుంది.

ఆ ఆలోచనలతో కళ్ళు మూసుకుని నాగొంతు విప్పాను. నది అలలపై తేలిపోయే గాలి తరంగాలలా సాగిపోతోంది నా గానం. ప్రేక్షకులకోసం కాకుండా ఆమె ఒక్కదాని కోసమే పాడుతున్నట్లు వుంది నా ధోరణి.

నేన రాలేదనుకున్నారు కదూ మీరు. నేను రాకుండా ఎలా వుంటాను. ఆఖరుగా మీ దగ్గరికి ఆటోగ్రాఫ్ కోసం వచ్చిన ముగ్గురు అమ్మాయిలలో నేనున్నాను. ఎర్రచీర. గుర్తుకు వచ్చిందనుకుంటాను.

మన్విత''

లెటర్ చదివి స్థాణువయి పోయాను. మన్విత వచ్చింది. కానీ గుర్తించలేకపోయాను. మనసు ఉలంగచుటు ుకుపోతోంది. ఎర్రచీర,



పాట అయిపోయిన తరువాత కూడా ధ్యాన ముద్రలో వున్న నేను హాలంతా కరతాళ ధ్వనులతో మారుమ్రోగడంతో ఉలిక్కిపడి ఈ లోకానికొచ్చాను.

అభిమానులంతా చుట్టుముట్టారు నా ఆటోగ్రాఫ్ కోసం. అన్యమనస్కంగానే ఆటోగ్రాఫ్ ఇస్తూనే మన్విత కోసం నా కళ్ళు వెదుకుతున్నాయి.

''అయామ్ మన్విత'' అని ఏ అమ్మాయి అయినా అంటుందేమోనని వెర్రి ఆశతో ఎదురు చూస్తున్నాను.

కానీ చివరికి నా ఆశ నిరాశే అయింది. ఆమె రాలేదు. కానీ మరునాడు ఉత్తరం వచ్చింది.

''ప్రియతమా!

ఆరు రుతువులు ఆమని కోయిలలా మీరు గానం ఆలపిస్తుంటే ఆ గానం నా అణువణువును ప్రకంపింప చేస్తుంటే నన్ను నేను మరిచానంటే నమ్మండి. అప్పటికప్పుడు మీ ముందుకు వచ్చి నేనెవరో చెప్పేయాలనేంత ఉద్వేగం. అయినా మనసులో అపశృతిలా తొలిచేస్తున్న సంశయం.

తెల్లని అస్పష్టమైన రూపం. ఎంత ఆలోచించినా మన్విత రూపం గుర్తుకు రావడంలేదు. తల విదిల్చాను. మసక మసకగా స్పష్టతలేని అస్పష్టమైన రూపమే నా కనుల ముందే కదలాడుతుంది.

మన్విత వచ్చిందా? నాకు ఇంత దగ్గరగా వచ్చి వెళ్లిపోయిందా? ఆమె వచ్చింది అన్న ఆనందంకంటే తనెవరో బయటపడకుండా వెళ్లిపోయింది అన్న బాధ ముల్లులా తొలిచేస్తోంది.

ఎందుకిలా ఆమె దాగుడుమూతలాడుతోంది? నన్నెందుకిలా బాధ పెడుతోంది? లైటు కూడా వేసుకోకుండా చీకటిలో ఒంటరిగా వుండిపోయాను.

ఆ తరువాత మన్విత నుండి నాకు ఏ సమాచారం రాలేదు.

ప్రపంచాన్ని జయించాలని ఓడిపోయిన హిట్లర్‌లా వుంది నా పరిస్థితి.

మనసంతా శూన్యం. అవ్యక్తంగా ఒదిగిపోతున్న నిశ్శబ్దత. అర్థంకాని ఆవేదన. ఆమె తలంపులతో పిచ్చివాణ్ణయిపోతున్నాను. నాకేం అవుతుందో నాకే అర్థంకాని పరిస్థితి.

ఏ ఆనందాన్ని నీతో పంచుకున్నానని, ఏ దుఃఖాన్ని నీతో చెప్పుకున్నానని... అప్పుడే ఇంత అనుబంధం ఏర్పడింది నువ్వంటే? నా జీవితంలో నీతో గడిపిన క్షణమంటూ లేదే. నీతో పలికిన పలుకంటూ లేదే. అయినా ఎందుకింత అనురాగం నువ్వంటే? కేవలం ఉత్తరాల ద్వారానే నన్ను ఆకర్షించిన నువ్వెవరు మిత్రమా! ఎక్కడున్నావు?

మనసు ఆక్రోశిస్తోంది. బాధ నరనరాల్లో జీర్ణించుకుపోతోంది. గదిలో వుంటే ఒంటరితనం బాధిస్తోంది. పదిమందిలో వున్నా కూడా ఏకాంతం నన్ను అలుముకుంటోంది.

ఒంటరితనం వేరు. ఏకాంతం వేరు. మనకంటూ ఎవరూ లేకపోవడం ఒంటరితనం. అందరు వున్నా వారికి దూరంగా ఒక్కరిగా వుండాలనుకోవడం ఏకాంతం. ఎటూకాని పరిస్థితిలో కొట్టుకుపోతున్నాను నేను.

గడిచిన ప్రతి క్షణం రాబోయే క్షణం కన్నా ఎంతో విలువంటారు. అటువంటి ఎన్నో క్షణాలు, నిముషాలు, రోజులు నిర్లిప్తంగా, నిర్వేదంగా గడిచిపోతున్నాయి. నేను మాత్రం కారు మబ్బుల తెన్నెల లాంటి ఒంటరితనంలో కూరుకుపోతు న్నాను.

అటువంటి సమయంలోనే వచ్చింది మన్విత నుండి ఉత్తరం.

ఆత్రంగా విప్పి చదివాను.

''వసంత్!

నా జీవితానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకోవడానికి ఇంతకాలం పట్టింది. క్షమించండి.

ఇన్నాళ్లు మీకు ఎన్ని ఉత్తరాలు వ్రాసినా కూడా నా గురించి మీకు ఏమీ చెప్పలేదు. నా గురించి మీకు చెప్పినా మీరు పట్టించుకోరేమోనని మీకున్న అభిమానులలో నన్ను ఒకదానిగా చూస్తున్నారేమోనని సంశయించాను. కానీ ఇంకా మీకు దూరంగా వుండే ఓపిక నాలో లేదు. నాలోంచి నేను వేరయి మీలో కలసిపోవాలనిపించింది. అంతటి ప్రేమను మీమీద పెంచుకున్నాను.

వసంత్‌గారూ! నాకు నా అనేవాళ్లు ఎవరూలేరు. ఎంతో ప్రేమగా ముద్దబంతి పువ్వులా పెంచిన అమ్మానాన్నలు నన్ను ఒంటరిని చేసి యాక్సిడెంట్‌లో చనిపోయారు. ఇప్పుడు నాకు లక్షల ఆస్తి తప్ప నాకంటూ నన్ను ప్రేమించేవారెవరూ లేరు.

నా ఆస్తిని ఎలా ఎగరేసుకుపోవాలా అని రాబందుల్లాంటి బంధువులు ఇంటినిండా చేరిపోయారు. వీరు నా ఆస్తి కోసం నన్ను చంపడానికయినా సిద్ధపడతారని పిస్తోంది.

అలాంటి అభద్రతా భావంలో కొట్టుకుపోతున్న తరుణంలో మీరు నాకు తారసిల్లారు. ఎందుకో మీతో నాకు జన్మజన్మల బంధం వుందనిపిస్తోంది. మనసును ఎంతో అదుపులో పెట్టుకుందామనుకున్నా మీవైపే లాగుతోంది. మీరు లేనిదే బ్రతకలేననిపిస్తోంది.

జీవితమంటే ప్రవేశ, నిష్క్రమణలే అయితే ఏదో ఒకనాడు అర్థాంతరంగా ముగిసే ప్రయాణమే అయితే ఈలోగా ఈ జీవితానికో తీపి జ్ఞాపకాన్ని అద్దాలని ఆశపడుతున్నాను. పెదవి విప్పి పలకలేని అవ్యక్తమైన ఒంటరితనాన్ని మీ గుండెలో కరిగించుకోవాలను కుంటున్నాను.

క్రింద నా అడ్రస్ ఇస్తున్నాను. మీ అంగీకారం కోసం ఎదురుచూస్తూ-

మన్విత''

మన్విత నా జీవితంలోకి ప్రవేశిస్తుందనుకుంటే అంతకంటే నాకు కావాల్సిందేముంది? నా మనసు ఆనందంతో పురకలేస్తోంది. కేవలం ఉత్తరాల ద్వారానే ఆమెపై అంత ప్రేమ ఏర్పడిందంటే నాకే ఆశ్చర్య మనిపించింది.

''మన్వితా!

నీకంటూ ఓ మనిషిని నేనున్నాను. నాకోసం వచ్చేయ్.

వసంత్''

అని వ్రాసి పోస్టుచేసాను.

★★★

ఆ రోజు మన్విత వస్తోంది కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో. ఆ రోజుతో ఆమె ఆడుతున్న దాగుడుమూతలకు తెరపడి ఆమె నా సొంతం కాబోతోంది. హృదయం వెర్రి ఆనందంతో వూగిపోతోంది.

అపాటికి రావాల్సిన ట్రైన్ ఇంకా రాలేదు. అసహనంగా పచార్లు చేస్తున్నాను. నాలో విసుగు పెరిగిపోతోంది. ఎప్పుడెప్పుడు మన్వితను చూడాలా అన్న ఆలోచన నన్ను నిలువనీయడంలేదు.

అసహనంగా వున్న నాకు దూరం నుండి వినిపించిన రైలుకూత సన్నాయిరాగంలా వినిపించింది.

రైలు దగ్గరవుతున్నకొద్దీ నాలో ఉద్వేగం పెరిగిపోసాగింది.

ఆమె వస్తోంది!

ఆమె వస్తోంది!

నాకోసం కేవలం నాకోసం. ఇన్నాళ్లు ఒంటరితనంలో, ప్రేమరాహిత్యంతో బాధపడుతున్న నన్ను లాలించడానికి ఆమె వస్తోంది.

నా ప్రేమ దేవత! నా జీవితం! నావసంతం! నా హేమంతం నన్ను చేరబోతోంది. ఇన్నాళ్ల నా నిరీక్షణ అంతమయింది.

రైలు ఇంకా దగ్గరవుతోంది. నా మనసు ఆకాశం అంచుల్లో విహరిస్తోంది. ఊహాలు గాలి అలల్లో తేలిపోతున్నాయి.

రైలు స్టేషన్ సమీపించబోతోంది. నాలో ఉద్వేగం క్షణక్షణం పెరిగిపోతోంది.

సరిగ్గా అప్పుడే జరిగింది.

పెఠేల్మన్న పెద్ద విస్ఫోటనం.

రైలు పెట్టెలు ముక్కలు ముక్కలుగా గాల్లోకి ఎగిరాయి. ఎర్రటి మంటలు గాల్లోకి ఎగిసాయి. రైలులో ప్రయాణి స్తున్న వారి అవయవాలు తునాతునకలై చెల్లాచెదురుగా పడ్డాయి. కొందరు మంట లలో మాడి మసయిపోయారు.

ఇదంతా నా కళ్లముందే జరిగింది. నేను తేరుకునేసరికి జనం చెల్లాచెదురుగా పారిపోతున్నారు.

ఏమయిందో నాకు అర్థమయింది.

బాంబ్ బ్లాస్ట్.

నక్సలైట్లు ప్రభుత్వం మీద పగ తీర్చుకునే ఉద్దేశ్యంతో రైలును పేల్చేసారు. ప్రభుత్వానికీ, నక్సలైట్లకు మధ్య సాగుతున్న ఘోర పోరాటంలో ప్రయాణికులు బలి పశువులుగా మారిపోయారు.

అంటే...అంటే... మన్విత కూడా...మైగాడ్.

నా గుండెలో సన్నగా నొప్పి.

అప్రయత్నంగా నా కుడి చేయి నా గుండెను అదిమిపట్టింది. ప్రపంచమంతా నా చుట్టూ తిరుగు తోంది. నా స్వప్న సౌధం కూలిపోయింది. నాకేమీ కనిపించడంలేదు. అంతా చీకటి. అంతా శూన్యం.

గుండెలో నొప్పి ఎక్కువయింది. బాధను మునిపంటితో నొక్కిపట్టాను.


మన్వితా!

మన్వితా!

మన్వితా!

నా మనసు రోదిస్తోంది. కళ్లు ధారాపాతంగా వర్షిస్తున్నాయి. ఆర్తిగా నా నేత్రాలు ఆఖరిసారిగా రెక్కల్ని కప్పుకుంటున్నప్పుడు విడివడని పెదవులతో మన్వితనే స్మరిస్తున్నాను. ''మన్వితా! నీకంటూ వున్న ఓ తోడును నీకోసం వస్తున్నాను''

నాలో చలనం ఆగిపోతోంది. నా కళ్లు శాశ్వతంగా మూసుకుపోతున్నాయి.



## రూటు మార్చిన కస్తూరి!

అందచందాలు ఎంత 'బాగా' ఆరవేసినా అదృష్టం కలిసిరాకపోతే ఫలితం వుండదని కస్తూరి విషయంలో మరోసారి రుజువయ్యింది. 'మెరుపు' చిత్రంలో ఆ తరువాత మరికొన్ని చిత్రాల్లోనూ ఎక్స్‌పోజింగ్ చేసి ఎంచక్కా ప్రేక్షకులకు కనువిందు చేసిన కస్తూరి ఇటీవల హిట్టయిన 'అన్నమయ్య'లో నటించినా కూడా అవకాశాలు లేక గోళ్లు గిల్లుకోవాల్సి వస్తోంది. ఇక ఇలా లాభం లేదనుకుని టీవీ సీరియల్స్ నిర్మాణంలో దిగిందిప్పుడు కస్తూరి. తనే కథ మాటలు సమకూర్చుకుంటూ కొన్ని తమిళ టీవీ సీరియల్స్ తీస్తోంది కస్తూరి. ప్రధాన పాత్ర తనే పోషిస్తుందిట. 'మిస్ తమిళనాడు'గా ఒకప్పుడు ఎన్నికైన కస్తూరికి 'భారతీయుడు' చిత్రం సూపర్ హిట్టయినా కూడా అవకాశాలు అంతగా రాకపోవడం దురదృష్టం అనే అనుకోవాలి.

-జె.ఎం.